

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి సంపుటి 20 సంచిక 38 శుక్రవారం 23 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల- 5 రూ

## శివన్నగూడెం ప్రాజెక్టును పూర్తి చేయాలి




## సీజేపీ నిరసన పిలుపుతో నాకు సంబంధం లేదు: నేహా బోరా




- పోలీసులు నిర్బంధంలోకి ప్రెసిడెంట్ నేహా బోరా
- నేహా ఇచ్చిన పిలుపులో హింసకు పాల్పడాలన్న ఎలాంటి ఉద్దేశంలేదు
- ఈ నెల 18న స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్(ఎస్ఈఎం) ఆమెకు నోటీసు జారీ
- పాలన మార్పుపై వాదోపవాదాలు..

## టీడీపీకి షాక్..

### వైసీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

- జగన్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న మాజీ ఎమ్మెల్యే
- 40 ఏళ్ల సేవకు తెలుగుదేశం పార్టీలో అవమానాలే ఎదురయ్యాయని ఆవేదన






## సింగరేణిని ప్రైవేటీకరిస్తే

## బీఆర్ఎస్ ఊరుకోబోదు..

**కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం**

**అన్యాయం జరిగితే సహించబోం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**కోల్‌బెల్ట్ ఏరియా ముఖ్యనేతలతో సమావేశం**

**సింగరేణి గర్జన విజయంపై అభినందనలు**

హైదరాబాద్, **నీలగిరి వార్త**
'తెలంగాణ కొంగుబంగారం సింగరేణిని ప్రైవేటీకరిస్తే ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోబోదు.. సంస్థను బలహీనపరిచే దిశగా అడుగులేస్తున్న కాంగ్రె స్ సర్కార్ కుట్రలను అడ్డుకుంటాం.. ప్రభుత్వ పెద్దల అవినీతి నుంచి కాపాడుకుంటాం' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. కార్మికుల సంక్షేమంపై రాజీపడే ప్రసక్తేలేదని, వారి హక్కుల కోసం బీఆర్ఎస్ నిరంతర పోరాటం చేస్తుందని ప్రకటించారు. గురువారం తెలంగాణ భవన్‌లో కోల్‌బెల్ట్ ఏరియా బీఆర్ఎస్ ముఖ్యనేతలు, టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్, అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తదితరులతో కేటీఆర్ సమావేశమయ్యారు.గోదావరిఖనిలో కార్మిక గర్జనను విజయవంతం చేసి న పార్టీ నేతలు, కార్యకర్తలను అభినందించారు. భవిష్యత్‌లోనూ ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని కోరారు. అనంతరం సింగరేణిలో ప్రస్తుత పరిస్థితులు, ప్రభు త్వం అనుసరిస్తున్న అస్తవ్యస్త విధానాలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు,

మిగతా 2లో

## ప్రకృతితో ఘర్షణ వద్దు..

**విపత్తులను తప్పించలేం**

**-మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు**



హైదరాబాద్,**నీలగిరి వార్త**: ప్రకృతితో సామరస్యంగా జీవించడం అత్యంత ఆవశ్యకమని, ప్రకృతి వైపరీత్యాలను నివారించడం సాధ్యం కాదని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు.
గురువారం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తుచేశారు.

- మిగతా 2లో



## కొమురం భీం ఆశయాలను కొనసాగించాలి

- ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవ పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలిలి
- దుమ్ముగూడెంలో కొమురం భీం విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్కలి
- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, పెద్ద సంఖ్యలో ఆదివాసీలు

లిదుమ్ముగూడెం, **నీలగిరి వార్త**
ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, అస్తిత్వం కోసం ప్రాణత్యాగం చేసిన గిరిజన పోరాట యోధుడు కొమురం భీం ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో ఏర్పాటు చేసిన కొమురం భీం విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, ఆదివాసీ సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, 'జల్, జంగల్, జమీన్' నినాదంతో ఆదివాసీల హక్కుల సాధనకు కొమురం భీం చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఆదివాసీ సమాజానికి కొమురం

- మిగతా 2లో పేజీలో



## కాకినాడ జిల్లా కత్తిపూడి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

-పాదయాత్రగా వెళ్తున్న భవానీ భక్తులపైకి దూసుకెళ్లిన స్కార్పియో
-ప్రమాదంలో నలుగురు భక్తులు అక్కడికక్కడే మృతి

కాకినాడ, నీలగిరి వార్త కాకినాడ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న భవానీ మాలధారులపైకి ఓ స్కార్పియో వాహనం దూసుకెళ్లడంతో నలుగురు భక్తులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. కత్తిపూడి మండలం రవికంపాడు జంక్షన్ సమీపంలో జరిగిన ఈ దుర్ఘటనలో మరో

మిగతా 2లో

## 12లక్షల ఎకరాల్లో పంట నష్టం

### కాంగ్రెస్ మొద్దునిద్ర నీరో చక్రవర్తిలా ముఖ్యమంత్రి రేవంత్ తీరు

- రాష్ట్రంలో కరువు తాండవిస్తున్నా..
- తక్షణమే కరువు మండలాలు ప్రకటించాలి
- దేవాదుల, కల్వకుర్తి మోటర్లు 24గంటలు నడుపాలి
- అధికారులపై చిందులేస్తే రైతుల బాధలు తీరవు
- సీఎం, విద్యుత్ శాఖ మంత్రిని సస్పెండ్ చేయాలి
- రైతు కూలీలకు రూ.12వేల సాయం ఇవ్వాలి



గజ్వేల్, **నీలగిరి వార్త**ాంగ్రెస్ సర్కార్ వైఫల్యంతో 12 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతులు కన్నీరు పెడుతుంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్రపోతున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని ముమ్మాటికీ కాంగ్రెస్ తెచ్చిన కరువేనని మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బూరుగుపల్లిలో గురువారం ఎండిన వరి పొలాలను రైతులతో కలిసి హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన పంటలు, ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. రోమ్ నగరం తగులబడుతుంటే

మిగతా 2లో



## రష్యా ఉక్రెయిన్ యుద్ధం ముగిసిపోవాలి:

శాంతిస్థాపనకే భారత్ మద్దతు

ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం

2లో

భారత్, పోలండ్ మధ్య ఆర్థిక సహకారం మరింత బలోపేతం

# సింగరేణిని ప్రైవేటీకరిస్తే బీఆర్ఎస్ ఊరుకోబోదు..

సంస్థ భవిష్యత్‌పై చర్చించారు. బీఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ బ లోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. గని కార్మికుల హక్కుల సాధన, సంస్థ పరిరక్షణకు పోరాటానికి సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఇటీవలి సభలో ప్రస్తావించిన సంస్థ ఆర్థిక వ్యవహారాలు, బొగ్గు ఉత్పత్తి తగ్గుదల, టెండర్లలో అక్రమాల ఆరోపణలు, సంస్థకు రావాల్సిన నిధులు తదితర అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమన్వయంతో గుర్తింపు సంఘం ఎన్నికల్లో సత్తాచాటాలని కోరారు. కేసీఆర్ కడుపులో పెట్టుకొని చూసుకున్న సింగరేణి కార్మికులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకొనే ప్రసక్తిలేదని కేటీఆర్ తేల్చిచెప్పారు.

### బీజేపీ సర్కార్ వైఖరిని ప్రశ్నించాలి

సింగరేణికి అన్యాయం చేస్తున్న రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాలను గట్టిగా నిలదీయాలని కేటీఆర్ సూచించారు. రెండు ప్రభుత్వాలు చేస్తున్న అన్యాయాన్ని కార్మిక కుటుంబాలకు విడమరచి చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో కార్మికుల సంక్షేమానికి తీసుకున్న చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్పష్టంచేశారు. కార్మికులకు లాభాల వాటా, ఇచ్చిన వారసత్వ ఉద్యోగాలు, మెడికల్ బోర్డుల నిర్వహణ, కార్మిక కుటుంబాలకు కల్పించిన వైద్య సదుపాయాల గురించి వివరించాలని సూచించారు. కార్మికులకు రావాల్సిన లాభాల వాటా, పండుగల బోనస్, ఇతర ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రశ్నించాలని, కార్మికుల హకుల సాధన కోసం క్షేత్రస్థాయిలో నిరంతరం అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేశారు. చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే ప్రజల్లో విశ్వసనీయత పెరుగుతుందని పునరుద్ఘాటించారు.

### ఎన్నికలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

సింగరేణి కార్మిక సంఘం ఎన్నికలు ఎదురొనేందుకు బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సమావేశంలో చర్చించారు. సింగరేణి ప్రాంతంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతోపాటు కార్మికులకు అండగా ఉండాలని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ పాలనలో ఎదురవుతున్న సమస్యల నేపథ్యంలో కార్మికులు, సింగరేణి ప్రాంత ప్రజల్లో బీఆర్ఎస్‌కు ఆదరణ పెరుగుతున్నదని సమావేశంలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్మిక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తుచేసుకుంటున్నామని వివరించారు. సంస్థ పరిరక్షణ, కార్మికుల హకుల సాధన, సంక్షేమ కార్యక్రమాల పునరుద్ధరణ, టీబీజీకేఎస్ బలోపేతం లక్ష్యం గా రానున్న రోజుల్లో సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. కార్మికులకు అండగా ఉంటూ కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల వైఖరిని ఎండగడుతామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టంచేశారు.



సమావేశంలో కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు కోలేటి దామోదర్, చిరుమల్ల రాకేశ్, నాయకులు కౌశికహరి, విజయారెడ్డి, సమ్మయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతితో ఘర్షణ వద్దు.. విపత్తులను తప్పించలేం

రాజకీయాలకు అతీతంగా ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప వేదిక 'అలయ్ బలయ్' అని ఆయన కొనియాడారు. ప్రతి సంవత్సరం దసరా పండుగ అనంతరం హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సారథ్యంలో ఈ సాంస్కృతిక సమ్మేళనం జరుగుతోంది. ఈ వేడుకలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం సహా పలు రాజకీయ పార్టీల నేతలు పాల్గొని సమైక్యతను చాటారు. తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, లౌకిక దేశంలో ఏ మతాన్ని, పండుగను తక్కువ చేసి చూడకూడదని పేర్కొన్నారు.

'వికసిత్ భారత్' సాధనను దేశ ప్రజలందరూ తమ ఉమ్మడి జాతీయ లక్ష్యంగా మలుచుకోవాలని బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు. కులమతాలకు, రాజకీయాలకు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఈ కార్యక్రమం నిలుస్తుందని అలయ్ బలయ్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్, దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి తెలిపారు.

నషా ముక్త్ భారత్ – వికసిత్ భారత్' (మత్తుపదార్థాల రహిత – అభివృద్ధి చెందిన భారతదేశం) అనే ఇతివృత్తంతో ఈ ఏడాది అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే జానపద కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ఆహూతులను అలరించాయి.

# రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగిసిపోవాలి: ప్రధాని మోదీ

రష్యా–ఉక్రెయిన్ యుద్ధంతో పాటు పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం కూడా త్వరగా ముగిసిపోవాలని కోరుకుంటున్నామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శాంతిస్థాపనకే భారత్ మద్దతు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. పోలండ్ ప్రధాని డొనాల్డ్ ?టస్క్?తో కలిసి గురువారం ఢిల్లీలో మీడియా సమావేశంలో మోదీ మాట్లాడారు. ప్రజాస్వామ్య విలువలపై భారత్, పోలండ్ దేశాలకు నమ్మకం ఉందన్నారు. ఆ ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేయడానికి అంతర్జాతీయ వ్యవస్థల్లో సంస్కరణలు అవసరమన్నారు. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందం అద్భుతమని కొనియాడారు. భారత్, పోలండ్ మధ్య ఆర్థిక సహకారం మరింత బలోపేతం అయ్యేలా ఆ ఒప్పందం సహకరిస్తుందన్నారు. అలాగే రక్షణ, అంతరిక్షం, న్యూక్లియర్ ఎనర్జీ రంగాల్లోనూ సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు భారత్, పోలండ్ ఒప్పందం చేసుకున్నాయని ప్రధాని తెలిపారు.

### టస్క్‌పై మోదీ అభినందనలు..

ప్రపంచం నేడు సందిగ్ధంలో ఉందని, అలాంటి సమయంలో వృద్ధి, టెక్నాలజీ, ఇన్నొవేషన్?కు ప్రధాన కేంద్రాలుగా భారత్, పోలండ్ ఎదుగుతున్నాయని మోదీ అన్నారు. పోలండ్ జీడీపీ ట్రిలియన్ దాటిందని, ఇందుకు ఆ దేశ ప్రధాని టస్క్?ను అభినందిస్తున్నానని ఆయన చెప్పారు. భారత్ కూడా గత త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధి రేటు నమోదు చేసిందన్నారు.

పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ మాట్లాడుతూ.. భారత్, పోలండ్ మధ్య ద్వైపాక్షిక బంధంపై ప్రశంసలు కురిపించారు. ద్వైపాక్షిక సంబంధాలు మరింత మెరుగవడానికి రెండు దేశాలూ మరింతగా సహకరించుకుంటాయన్నారు. శాటిలైట్లు, డ్రోన్ల రంగాల్లో ఆ రెండు దేశాల మధ్య సహకారం.. ప్రపంచ దేశాలు రాజకీయ ఉద్రిక్తతలు, సంక్షోభాలను తగ్గించుకునేందుకు సాయం చేసిందన్నారు.

# టీడీపీకి షాక్..

### వైసీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

తాడేపల్లి, టీడీపీకి శ్రీకాకుళం జిల్లాలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి వైసీపీలో చేరారు. గురువారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత జగన్ ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. లక్ష్మీదేవితో పాటు ఆమె అనుచరులు కూడా పెద్ద సంఖ్యలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ 40 ఏళ్లుగా తమ కుటుంబం టీడీపీకి సేవలందించిందని, కానీ చివరకు తీవ్ర అవమానాలే ఎదురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసినా అన్నీ కోల్పోయామని వాపోయారు. తన భర్త, దివంగత నేత, మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ పార్టీలో అవమానాలు ఎదుర్కొన్నారంటూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు. తన భర్త అనారోగ్యంతో ఉన్నప్పుడు కనీసం పరామర్శించేందుకు కూడా టీడీపీ అధినేత రాలేదని ఆమె విమర్శించారు. తన భర్త విగ్రహాన్ని శ్రీకాకుళంలో ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తే, స్థానిక టీడీపీ నేతలు అడ్డుకున్నారని, విగ్రహం కోసం నిర్మించిన దిమ్మెలను కూడా ధ్వంసం చేశారని గుండ లక్ష్మీదేవి తీవ్ర ఆరోపణలు చేశారు.

ఈ విషయాన్ని పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోలేదని, అందుకే ఎంతో బాధతో పార్టీని వీడాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. 2024 ఎన్నికల్లో టికెట్ నిరాకరించినా పార్టీలోనే కొనసాగామని, అయినా తమను దూరం పెట్టారని అన్నారు.

ఇటీవల శ్రీకాకుళం మేయర్ పదవిని ఆమె ఆశించగా, పొత్తులో భాగంగా ఆ పదవిని జనసేనకు కేటాయించడంతో పరిణామాలు వేగంగా మారాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఇతర వైసీపీ నేతలు ఆమెను పార్టీలోకి ఆహ్వానించినట్లు సమాచారం. కూటమి పాలనలో ప్రజలు కష్టాలు పడుతున్నారని, వారికి మంచి చేయాలనే లక్ష్యంతోనే వైసీపీలో చేరానని లక్ష్మీదేవి తెలిపారు. ఏ పార్టీలో ఉన్నా నిబద్ధతతో పనిచేశానని, వైసీపీలో కూడా జగన్ నాయకత్వంలో అదే నిబద్ధతతో పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు.

# సీజేపీ నిరసన పిలుపుతో నాకు సంబంధం లేదు: నేహా బోరా



కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నిరసనల పిలుపుతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆల్ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్(ఏఐఎస్ఏ) ప్రెసిడెంట్ నేహా బోరా గురువారం ఢిల్లీ హైకోర్టుకు చెప్పారు. ఈనెల 16న మండి హౌస్?కు ప్రదర్శనగా వెళ్తుండగా నేహాను పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్న విషయం తెలిసిందే. తర్వాతి రోజు ఆమెను విడుదల చేశారు. అయితే ఈ నెల 18న స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్(ఎస్ఈఎం) ఆమెకు నోటీసు జారీ చేశారు. నిషేధం ఉన్నప్పటికీ జంతర్ మంతర్ వైపు వెళ్లేందుకు నేహా ప్రయత్నించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించారని ఆ నోటీసులో పేర్కొన్నారు. ఆ నోటీసుపై హైకోర్టులో నేహా సవాలు చేశారు. ఆమె పిటిషన్?ను హైకోర్టు గురువారం విచారించింది. నేహా తరఫున ఆమె అడ్వకేట్ గోపాల్ శంకర నారాయణన్ వాదనలు వినిపించారు. నేహా ఏ నేరమూ చేయలేదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి కార్యకలాపాలకూ పాల్పడలేదని చెప్పారు. మండి హౌస్?కు చేరుకున్న తర్వాత నేహాను పోలీసులు 10 నుంచి 15 నిమిషాల పాటు నిర్బంధించారని తెలిపారు. ఈ నెల 15న సాయంత్రం 5:00 గంటలకు కలుస్తానని నేహా ఇచ్చిన పిలుపులో హింసకు పాల్పడాలన్న ఎలాంటి ఉద్దేశంలేదని పేర్కొన్నారు. శాంతికి విఘాతం కలిగించాలన్న ఉద్దేశం కూడా ఆమెకు లేదన్నారు.

### పాలన మార్పుపై వాదోపవాదాలు..

ఢిల్లీ పోలీసులు, కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్(ఏఎస్?జీ) చేతన్ శర్మ వాదిస్తూ.. హింసాత్మక ఘటనలో నేహా హస్తం ఉందన్నారు. పోలీసుల ఆదేశాలను ఆమె ఉల్లంఘించిందన్నారు. అలాగే బంగ్లాదేశ్, నేపాల్‌లో జరిగినట్లు భారత్?లోనూ పాలన మార్పు జరగాలని నేహా పిలుపునిచ్చారని పేర్కొన్నారు. ఆందోళనలు, హింస ద్వారా పాలన మార్పు జరగదని, అది కేవలం ఓట్లతోనే జరిగే ప్రక్రియ అన్నారు. కాగా.. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు.. ఈ నెల 23కు తీర్పును రిజర్వ్ చేసింది. అలాగే రూ.10 వేల పర్సనల్ బాండ్ ఇవ్వాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించబోనని హామీ ఇవ్వాలని నేహాను హైకోర్టు ఆదేశించింది.

# కాకినాడ జిల్లా కత్తిపూడి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. విజయనగరం జిల్లాకు చెందిన కొందరు భవానీ భక్తులు విజయవాడ కనకదుర్గమ్మ దర్శనం కోసం బస్సులో బయలుదేరారు. మార్గమధ్యంలో బస్సులో సాంకేతిక లోపం తలెత్తడంతో వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపివేశారు. ఈ క్రమంలో టీ తాగేందుకు సమీపంలోని హోటల్‌కు భక్తులు నడుచుకుంటూ వెళుండగా వెనుక నుంచి అతివేగంగా వచ్చిన ఓ స్కార్పియో వాహనం అదుపుతప్పి వారిపైకి దూసుకెళ్లింది. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో నలుగురు భక్తులు ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, తీవ్రంగా గాయపడిన ఇద్దరిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

### భవానీ భక్తుల మృతిపై సీఎం విచారం:

కాకినాడ జిల్లా కత్తిపూడి వద్ద భవానీ దీక్షలో ఉన్న నలుగురు రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి దర్శనం కోసం కాలినడకన వస్తున్న భవానీ భక్తులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం అత్యంత బాధాకరమని సీఎం అన్నారు. మృతుల కుటుంబాలకు సీఎం ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# కొమురం భీం ఆశయాలను కొనసాగించాలి

భీం ఒక దిక్సూచి అని, ఆయన పోరాట స్ఫూర్తి భావితరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, కొమురం భీం, బిర్సా ముండా, మహాత్మా జ్యోతిరావు పూలే వంటి మహనీయులు సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన పోరాటాలు సమాజంలో విప్లవాత్మక మార్పులకు పునాదులు వేశాయని తెలిపారు. వారి త్యాగాలను స్మరించుకోవడమే కాకుండా ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందన్నారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్లు, చట్టపరమైన రక్షణలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఆదివాసీ సమాజం ఐక్యంగా ఉంటూ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. పరస్పర సహకారం, ఐక్యతతోనే సామాజికంగా, ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధించవచ్చని పేర్కొన్నారు. ఆదివాసీల పోరాటాలకు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందని, అణచివేతకు వ్యతిరేకంగా వారు సాగించిన ఉద్యమాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కొమురం భీం విగ్రహావిష్కం ఐకు ఆదివాసీలు పెద్ద సంఖ్యలో తరలిరావడం అభినందనీయమన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. చివరగా 'జై కొమురం భీం' అంటూ నినదించారు.

# 12లక్షల ఎకరాల్లో పంట నష్టం

నీరో చక్రవర్తి ఫిడేలు వాయించినట్టు రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఎల్ నినో వస్తుందని శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు ముందే చెప్పినా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆగ్రహం వ్యక్తంచేశారు. బొగ్గు నిల్వలు, విద్యుత్ కొనుగోళ్లు చేయకుండా చేతులు కాలాక అధికారులపై చిందులేస్తే రైతుల బాధలు తీరవంటూ నిప్పులుచెరిగారు. ఆ అధికారులను కాదు.. అసమర్థ సీఎం, విద్యుత్ శాఖ మంత్రిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పొరుగున మహారాష్ట్ర ప్రభుత్వం రైతులకు తక్షణ సాయంగా ఎకరాకు రూ.5వేలు విడుదల చేసిందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించిందని, మరికొన్ని రాష్ట్రాలు తాగునీటి ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం కలెక్టర్లకు నిధులు విడుదల చేశాయని హరీశ్‌రావు తెలిపారు. కానీ, తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు కరువు మండలాలు ప్రకటించలేదని మండిపడ్డారు.

సమస్య నెత్తిమీదికి వచ్చాక నిన్న యాదాద్రి ఐదో యూనిట్‌ను సింక్రనైజ్ చేశారని, ఈ పని ముందే చేసి ఉంటే పంటలు ఎండేవి కావని పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్రంలో కరువు మండలాలను ప్రకటించి ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.12వేలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కరువు కాలంలో ప్రజలపై రూ. 5,420కోట్ల కరెంట్ బిల్లుల భారం, ఆర్టీసీ చార్జీల పెంపు దుర్మార్గమని, పెంచిన చార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

### సాగునీళ్లు, కరెంట్ ఇవ్వడంలో ఘోర వైఫల్యం

కొందామంటే కరెంట్ దొరుకడం లేదు, నీళ్లను కొనలేమని మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి ముందస్తుగా పీపీఏలు చేసుకొని బొగ్గు నిల్వలు సమకూర్చితే ఇవాళ రైతులకు ఈ పరిస్థితి వచ్చేదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రేవంత్‌వి బీద అరుపులని, కరోనా కాలంలో కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు ధైర్యం చెప్పి తామున్నామనే విశ్వాసం కల్పించారని గుర్తుచేశారు. కరోనా విపత్తులో కోటి టన్నుల పంట పండిస్తే ఎల్ నినో సాకుతో రేవంత్‌రెడ్డి క్రాప్ హాలిడే ప్రకటించి రైతులను శిక్షిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌కు పేరు వస్తుందనే అక్కసుతో కన్నెపల్లి మోటర్లు ఆన్ చేయకుండా, దేవాదుల, కల్వకుర్తి మోటర్లును 24గంటలు నడుపకుండా సాగునీటి కరువు సృష్టించారని విమర్శించారు. ఇవాళ సీఎం సొంత జిల్లా పాలమూరు కరువుకు ఎల్ నినో కారణం కాదని రేవంత్‌రెడ్డి పాలనా వైఫల్యమే కారణమని నిప్పులు చెరిగారు.

కన్నెపల్లి, దేవాదుల కల్వకుర్తి మోటర్లను తక్షణమే 24గంటల పాటు నడిపించాలని డిమాండ్ చేశారు. తాగునీటి ఎద్దడి నివారణకు కలెక్టర్లకు నిధులు ఇచ్చి ఎమ్మెల్యేలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లను భాగస్వాములను చేయాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి, బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శివన్నగూడెం ప్రాజెక్టును పూర్తి చేయాలి

**మునుగోడులో ఫ్లోరైడ్‌ను తరిమికొట్టి..**
**రైతులకు సాగునీరు అందించాలి**

**రాచకొండ దసరా వేదికగా డాక్టర్**
**ఈఎల్‌వీ భాస్కర్ డిమాండ్**

**పదేళ్లలో రాచకొండను పర్యాటక**
**కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం**





? గట్టుపల్ నీలగిరి వార్థా ప్రతినిధి, అక్టోబర్ 22:

? మునుగోడు రైతుల సాగునీటి కష్టాలు తీర్చే శివన్నగూడెం రిజర్వాయర్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఈఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఈఎల్‌వీ భాస్కర్ డిమాండ్ చేశారు. ప్రాజెక్టులు పూర్తయితేనే మునుగోడు ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్పష్టం చేశారు. నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండల కేంద్రంలోని ఈఎల్‌వీ నివాస ప్రాంగణంలో రాచకొండ దసరా ఉత్సవ సమితి, ఈఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రాచకొండ దసరా ఉత్సవాలు--2026 ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో భాస్కర్ మాట్లాడారు.

?ప్రజల భవిష్యత్తు కోసమే పోరాటం

?మునుగోడు గడ్డపై పుట్టిన బిడ్డగా ఈ ప్రాంత ప్రజల భవిష్యత్తు కోసం ముందుకొచ్చానని భాస్కర్ అన్నారు. మన బతుకులు మారాలన్నా.. మన పిల్లల భవిష్యత్తు బాగుండాలన్నా హక్కుల కోసం పోరాడక తప్పదన్నారు. శివన్నగూడెం రిజర్వాయర్, రాచకొండ ఎత్తిపోతల పథకాలను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే వ్యవసాయం అభివృద్ధి చెంది రైతుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని పేర్కొన్నారు.

నన్నెవరూ అడ్డుకోలేరు

రాచకొండ దసరా ఉత్సవాలను రాజకీయాలకు అతీతంగా సేవాభావంతో నిర్వహిస్తున్నామని భాస్కర్ తెలిపారు. తాను కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రజాప్రతినిధులను రానివ్వకుండా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమో ప్రజలే ఆలోచించాలన్నారు. పాలకపక్షం, ప్రతిపక్షం ఎవరైనా తనకు ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రజల పక్షాన నిలబడిన తనను ఎవరూ అణచివేయలేరని అన్నారు. ప్రాజెక్టులు పూర్తై ఈ ప్రాంత ప్రజల బతుకులు బాగుపడాలంటే అందరూ కలిసికట్టుగా ఉద్యమానికి మద్దతివ్వాలని పిలుపునిచ్చారు.

?రాచకొండను పర్యాటక కేంద్రంగా మారుస్తా

?రాబోయే పదేళ్లలో రాచకొండ ప్రాంతంలో కోటి మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించడంతోపాటు, ఈ ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే తన ఆకాంక్ష అని భాస్కర్ వెల్లడించారు. ప్రకృతి సంపదను కాపాడుతూ రాచకొండకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సినీ, జానపద కళాకారుల ఆటపాటలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు అలరించాయి. విమలక్క, యాంకర్ రవి, బిత్తిరి సత్తి, రాచకొండ దసరా ఉత్సవ సమితి ప్రతినిధులు, ఈఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, కళాకారులు పాల్గొన్నారు.

# కొవ్వూరులో ఎంపీటీసీ, నామినేషన్ లో 62 దాఖలు





కొవ్వూరు నీలగిరి వార్తప్రతినిధి, కొవ్వూరు :కొవ్వూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ, స్థానాలకు నిర్వహించిన రెండో రోజు నామినేషన్ల ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పూర్తి ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా అధికారులు ముందస్తుగా భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు తరలివచ్చి రిటర్నింగ్ అధికారి సాయిబాబుకు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ నామినేషన్ల ప్రక్రియలో భాగంగా తెలుగుదేశం పార్టీ తరపున 22 మంది, వైసీపీ తరపున 28 మంది, జనసేన పార్టీ నుంచి 8 మంది, బీజేపీ తరపున 1 ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. వీరందరితో కలిపి మొత్తం 62 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించినట్లు రిటర్నింగ్ అధికారి సాయిబాబు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.నామినేషన్ల ప్రక్రియను కొవ్వూరు డి.ఎస్.పి దేవకుమార్ పరిశీలించారు. పట్టణ సీఐ విశ్వం, రూరల్ ఎస్సై శ్రీహరి తమ సిబ్బందితో కలిసి బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించి, ఎలాంటి అశాంతికి తావులేకుండా చర్యలు తీసుకున్నారు.

# దేవరకొండలో వైభవంగా శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయ దుర్గామాత శోభాయాత్ర

**మహిళల కోలాటాలు.. యువత నృత్యాలతో కన్నుల పండుగగా అమ్మవారి ఊరేగింపు**





దేవరకొండ నీలగిరి వార్త, దేవరకొండ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు అందుకున్న దుర్గామాత అమ్మవారి శోభాయాత్ర గురువారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ సాగింది. మహిళా భక్తుల కోలాటాలు, యువత నృత్యాలు, భక్తుల జయజయధ్వానాలతో పట్టణ పురవీధులు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో శోభాయాత్ర మార్గమంతా పండుగ వాతావరణం నెలకొంది. నవరాత్రుల సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. నవరాత్రి ఉత్సవాలు ముగిసిన అనంతరం అమ్మవారికి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, కుంభం పోసి, పూలతో అందంగా అలంకరించిన రథంపై అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం భక్తుల జయజయ ధ్వానాల మధ్య శోభాయాత్రను ఘనంగా ప్రారంభించారు.

మహిళల కోలాటాలు.. యువత నృత్యాలతో ప్రత్యేక ఆకర్షణ

శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం నుంచి ప్రారంభమైన దుర్గామాత శోభాయాత్ర పట్టణంలోని ప్రధాన పురవీధుల గుండా ముందుకు సాగింది. ఈ సందర్భంగా మహిళా భక్తులు సంప్రదాయబద్ధంగా కోలాటాలు ఆడుతూ అమ్మవారికి భక్తి నివాళులు అర్పించారు. యువత ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు. మహిళల కోలాటాలు, యువత నృత్యాలు, భక్తుల ఉత్సాహం ఈ ఊరేగింపునకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దారిపొడవునా అమ్మవారిని దర్శించుకున్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.

ప్రధాన వీధుల గుండా సాగిన అమ్మవారి ఊరేగింపు

అమ్మవారిని అందంగా అలంకరించిన రథంపై ఊరేగిస్తూ దేవాలయం నుంచి బయలుదేరిన శోభాయాత్ర కొండలరావు బంగ్లా, కోర్టు, బస్టాండు తదితర ప్రాంతాల మీదుగా కొనసాగింది. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శోభాయాత్రలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అమ్మవారి నామస్మరణలు, భక్తుల జయజయధ్వానాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. శోభాయాత్ర సాగిన మార్గమంతా భక్తి వాతావరణం నెలకొనగా, అమ్మవారి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

భక్తిశ్రద్ధలతో భీమనపల్లి చెరువులో నిమజ్జనం

పట్టణ ప్రధాన వీధుల గుండా వైభవంగా సాగిన దుర్గామాత శోభాయాత్ర చివరకు భీమనపల్లి చెరువు వద్దకు చేరుకుంది. అక్కడ సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి విగ్రహాన్ని చెరువులో నిమజ్జనం చేశారు. దీంతో నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన అమ్మవారి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ముగిశాయి. అమ్మవారి దీవెనలు అందరికీ కలగాలని భక్తులు ప్రార్థించారు.

ఘనంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ

ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో నవరాత్రుల సందర్భంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి శోభాయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. భక్తుల సహకారం, మహిళల కోలాటాలు, యువత నృత్యాలతో శోభాయాత్ర విజయవంతంగా సాగిందని పేర్కొన్నారు. మొత్తంగా, దేవరకొండ పట్టణంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయ దుర్గామాత శోభాయాత్ర భక్తిభావం, సంప్రదాయ కళారూపాలు, ఆధ్యాత్మిక ఉత్సాహం కలగలిసిన వేడుకగా నిలిచింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో పట్టణంలో పండుగ సందడి నెలకొంది.

# తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న...



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : నిరంకుశ పాలన పై పోరాటం చేసిన పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలను మందమర్రి పట్టణ ముదిరాజ్ కమిటీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సింగరేణి పాఠశాల వేదికగా ముదిరాజ్ పట్టణ కమిటి అధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో అధ్యక్షుడు నెల్లిరాజు లింగు, ప్రధానకార్యదర్శి, సామాజిక సేవకులు కట్ట శ్రీనివాస్, ముల్కలపెల్లి వెంకటేశ్వర్లు, అనవేన శంకర్, పిడుగు రాజేందర్, కందుల ఓదెలు, పోలు సంపత్, కుమ్మం రాజేందర్, నూకుమల శ్రీనివాస్, పాలు కుమారస్వామి, రెడ్డి సతీష్, మస్కాం సతీష్, ఘనవేన స్వామి, పోతారవేన కుమార్, బొగం కుమార్, మహేష్, మొగిలి, విశ్వనాథ్, ప్రకాష్ పాల్గొన్నారు.

# బిజెపి కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గం



BHARATIYA JANATHA PARTY
KARIMNAGAR DISTRICT ( T.G )

Saini Mallesham
District President

Cell: 9666646737
email: sainimallanna329@gmail.com
Off: 2-10-1686, Chaitanyapuri, Karimnagar. 505001

DISTRICT VICE PRESIDENTS

| S.NO | NAME | CONTACT | ASSEMBLY |
|---|---|---|---|
| 1 | Gurrala Venkat Reddy | 9441376059 | Manakondur |
| 2 | Bingi Venu | 8008043000 | Choppadandi |
| 3 | Errabelli Sampath Rao | 9949369643 | Huzurabad |
| 4 | Durishetty Sampath | 9959354546 | Karimnagar |
| 5 | CH. Narasimha Raju | 9951858971 | Huzurabad |
| 6 | Gajula Swapna | 9848127957 | Karimnagar |

DISTRICT GENERAL SECRETARIES

| S.NO | NAME | CONTACT | ASSEMBLY |
|---|---|---|---|
| 1 | Gujja Srinivas Rao | 9866406565 | Karimnagar |
| 2 | Mada Venkat Reddy | 9866904669 | Manakondur |
| 3 | Kanumalla Ganapathi | 8106246811 | Huzurabad |

DISTRICT SECRETARIES

| S.NO | NAME | CONTACT | ASSEMBLY |
|---|---|---|---|
| 1 | Gunjeti Shiva Kumar | 9492790993 | Karimnagar |
| 2 | Kola Ashok | 9177315248 | Choppadandi |
| 3 | Sampelli Sampath Rao | 9949369643 | Huzurabad |
| 4 | Chepuri Sathyam Goud | 9985943493 | Choppadandi |
| 5 | Dhadi Sunitha | 8008145985 | Karimnagar |
| 6 | Reddaveni Raju | 8374937153 | Karimnagar |

DISTRICT OFFICE SECRETARY

| S.NO | NAME | CONTACT | ASSEMBLY |
|---|---|---|---|
| 1 | Kadarla Vimal Kumar | 7799938888 | Karimnagar |

DISTRICT IT CONVENOR

| S.NO | NAME | CONTACT | ASSEMBLY |
|---|---|---|---|
| 1 | Annaji Vineeth Kumar | 7032383804 | Karimnagar |

DISTRICT SOCIAL - MEDIA CONVENOR

| S.NO | NAME | CONTACT | ASSEMBLY |
|---|---|---|---|
| 1 | Godugu Vinod Kumar | 9652765468 | Huzurabad |

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త, భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం గురువారం రోజున జిల్లా శాఖ కార్యవర్గ ప్రకటన విడుదల చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు గా గుర్రాల వెంకట్ రెడ్డి ,బింగి వేణు ఎర్రబెల్లి సంపత్ రావు , దురిశెట్టి సంపత్ ,సిహెచ్. నరసింహరాజు గాజుల స్వప్న , జిల్లా ప్రధాన కార్యదర్శులు గా గుజ్జ శ్రీనివాస్ రావు , మాడ వెంకట్ రెడ్డి కానుమల్ల గణపతి , జిల్లా కార్యద ర్శులు గా గుంజేటి శివ కుమార్ ,కోల అశోక్ , సంపెల్లి సంపత్ రావు, చేపురి సత్యం గౌడ్ ,ధాడి సునీత , రెడ్డవేని రాజు , జిల్లా కార్యాలయ కార్యదర్శి గా కాడార్ల విమల్ కుమార్ . జిల్లా ఐటీ కన్వీనర్ అన్నాజి వినీత్ కుమార్ ,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గొడుగు వినోద్ కుమార్ ల నియామకం జరిగింది. జిల్లాలో భారతీయ జనతా పార్టీ నీ క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి , కేంద్రం లోని మోదీ ప్రభుత్వ విధానాలు , నిర్ణయాలను, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి నూతన జిల్లా కార్య వర్గం తగిన కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం సూచించారు.

# అసైన్మెంట్ భూములపై యజమాని హక్కు కొరకు తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: అసైన్మెంట్ భూములపై యజమాని హక్కు కొరకు తహసి ల్దార్ కి వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సర్వగల రవీందర్ మాదిగ. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సర్వగల రవీందర్ మాదిగ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని పెద్ద కోడప్పగల్ మండల ఎమ్మార్వో రాజశేఖర్ కి మర్యాదపూ ర్వకంగా కలిసి అసైన్మెంట్ భూములపై యజమానులకు హక్కు పత్రం ఇవ్వాలని తహసిల్దార్ రాజశేఖర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. పెద్ద కొడప్పగల్ మండలం కేంద్రంలో చుట్టుపక్కల గ్రామాల అసైన్మెంట్ భూములు యజమాన హక్కు కలిగించాలి అలాగే ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ ముఖ్యమంత్రి చెప్పినటువంటి అభయస్థం కావచ్చు ఇందిరా బంధు ఎస్సీ ఎస్టీలకు ఎస్సీ కార్పొరేషన్ యువ వికాస్ ఎస్సీ ,ఎస్టీ ,సబ్ ప్లాన్ నిధులు ఇందిరమ్మ ఇండ్ల కొరకు మాదిగలకు ప్రత్యేక కోట కేటాయించి ఇల్లు మంజూరయ్యే విధంగా చూడగలరని మాదిగలు ఆర్థికంగా లేనందున ప్రభుత్వం అందజేస్తున్నటువంటి ఐదు లక్షల రూపాయలను 10 లక్షలకు పెంచాలని కోరుచున్నాము అని అన్నారు.ఈ సమస్యను మీరు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి రాబోయే తరానికి న్యాయం చేయకరుస్తారని మా యొక్క మనవి జిల్లా మండల కమిటీతో వినతి పత్రం ఇవ్వడం జరిగింది దీనిపై ఎమ్మార్వో సానుకూలంగా స్పందించారు నాతోని అయినంత వరకు మీ యొక్క సమస్యకు పరిష్కారం అయ్యే విధంగా న్యాయం చేస్తానని చెప్పడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జై .బలరాం, యువసేన జిల్లా అధ్యక్షులు రాజు, సీనియర్ నాయకులు పీరయ్య, నిఖిల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పండుగ సాయన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:
జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో బహుజన వీరుడు,తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జయంతి అధికారిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ విక్టర్ తో కలిసి పాల్గొని పండుగ సాయన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ పండుగ సాయన్న జయంతి ని అధికారికంగా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేవలం 38 సంవత్సరాల కాలం మాత్రమే జీవించి పేద ఆడపిల్లల కు కులమతాలకు అతీతంగా వివాహాలు జరిపించి వారి కుటుంబాల్లో పెద్ద కుమారుడి లా వెలుగులు నింపారు.కులం,మతం అనే తేడా లేకుండా బహుజన రాజ్యాధికారమే ధ్యేయంగా పోరాటం చేసిన వీరుడు సాయన్న అని వారి ఆశయాలను కొనసాగించినప్పుడే మనం వారికిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇప్ప శ్రీనివాస్, పున్న రాజేశ్వర్, నీల నాగరాజు, కాళ్ళ గంగరాజు, గజ్జెల బిక్షపతి,నంద రమేష్,బట్టు విఠల్, అరవింద్,భాను ప్రకాష్,కాళ్ళ గణేష్, శివరాములు,మల్లన్న, ఎల్లయ్య,నరేందర్, చక్రధర్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక రిజర్వేషన్ల పేరుతో కొత్త డ్రామా

**– నీల నాగరాజు – సాప శివరాములు**

**– బిసి విద్యార్థి,సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు.**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల పేరుతో కొంత మంది బిసి వ్యతిరేకులు బీసీ కులగణనను తప్పుదారి పట్టించడానికే రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమం చేపడుతున్నారు. రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం చేసేవాళ్లంత దేశద్రోహులే అని అన్నారు.రిజర్వేషన్లను వ్యతిరేకించే వాళ్ళు మొదటగా రాజ్యాంగానికి విరుద్ధంగా అమలవుతున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేయాలని ఆ తర్వాతనే సామాజిక రిజర్వేషన్లపై చర్చ పెట్టాలని కోరారు, రిజర్వేషన్లపై ప్రతిరోజు కుట్రలు చేస్తున్న వారికి ఒకటి సవాల్ చేస్తున్నాశీ, రిజర్వేషన్లు రద్దు కావాలని మేము కూడా కోరుకుంటున్నాం కానీ దేశ సంపదను,దేశంలోని సహజ వనరులను పందికొక్కుల దోచుకుతిన్న కార్పొరేట్ దిగ్గజాలు, పెట్టుబడుదారులు, భూస్వాములు మొదలుకొని అందరి ఆస్తి హక్కులను రద్దుచేసి, దేశ సంపదను జాతీయం చేసి జనాభా దామాషా ప్రకారం సమానమైన పంపిణీ చేపట్టిన తర్వాత రిజర్వేషన్లు రద్దు చేసుకోవచ్చని సవాల్ విసిరారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి జనగణన లో కులగణన చేర్చాలని లేని పక్షంలోపెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామన్నారు.ఈ కార్యక్రమం లో నాయకులు నరేందర్, నర్సింలు,శంకర్,ప్రవీణ్,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ డి ఆర్ ఎఫ్ నిధులతో చేపడుతున్న మొరం రోడ్డు పనులను పరిశీలించిన చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 9వ వార్డులో ఎస్డిఆర్ఎఫ్ నిధులతో చేపడు తున్న మొరం రోడ్డు పనులను మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా రోడ్డు పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా, నిబంధనలకు అనుగుణంగా పనులు చేపట్టాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని, అభివృద్ధి పనుల విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చైర్పర్సన్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పర్వతాలు,స్థానిక కౌన్సిలర్ నరేందర్ రెడ్డి, డి ఈ హన్మాంతరావు, ఏ ఈ వేణు ప్రసాద్ ,టి పి ఓ ఎస్ వినీత్, దేవరాజు ,స్థానిక ప్రజలు ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి ఏరియాను ఆదర్శంగా తీసుకోవాలి

**– డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు..– నీటిని, విద్యుత్తును పొదుపుగా వాడాలి – జిఎం రాధాకృష్ణ..**










నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :
సింగరేణి సంస్థ డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కె.వెంకటేశ్వర్లు గురువారం మందమర్రి ఏరియాలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఏరియాలోని ప్రాజెక్టుల పురోగతి, బొగ్గు ఉత్పత్తి మరియు వివిధ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఉదయం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయానికి విచ్చేసిన డైరెక్టర్ కె.వెంకటేశ్వర్లుకు జి.ఎం. ఎన్.రాధాకృష్ణ సహా ఇతర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. జి.ఎం. కార్యాలయంలో ఏరియాలోని ప్రాజెక్టుల, గనుల ఏజెంట్లతో డైరెక్టర్ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గనుల పనితీరు, ఉత్పత్తి లక్ష్యాలు, ప్రస్తుత ప్రణాళికలపై చర్చించి ప్లాన్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సింగరేణి వ్యాప్తంగా ఏ ఏరియాలోనూ లేని విధంగా మందమర్రి ఏరియాలో జి.ఎం. రాధాకృష్ణ ప్రత్యేక దృష్టితో ఆయిల్ పామ్ మొక్కల పెంపకం ఎంతో అభినందనీయం అన్నారు. ఆయిల్ పామ్ మొక్కల జీవితకాలం ముప్ఫై సంవత్సరాలు ఉంటుంది కాబట్టి మొక్కలను కాపాడుకుంటే సంస్థకు మంచి రెవెన్యూ వస్తుందని అన్నారు. మందమర్రి ఏరియాను ఆదర్శంగా తీసుకుని మిగతా సింగరేణి ఏరియాల్లో కూడా ఈ ప్లాంటేషన్ ను ఏర్పాటు చేసే అవకాశం ఉందని అన్నారు. కేకే ఓ.సి.పి వ్యూ పాయింట్, క్వారీలోని పని ప్రదేశాలను నేరుగా పరిశీలించి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంచడంతో పాటు రక్షణ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని క్షేత్రస్థాయి అధికారులకు సూచించారు. నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులంతా సమిష్టిగా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం మందమర్రి పట్టణ ప్రజల తాగునీరు మరియు ఇతర అవసరాల కోసం చెత్లాపూర్ కేంద్రంగా నూతనంగా ఏర్పాటు చేసిన పంప్ హౌస్‌ను డైరెక్టర్ మరియు జి.ఎం. లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరియా జి.ఎం. రాధాకృష్ణ మాట్లాడుతూ మూసివేసిన కేకే-1 గనిలోని నీటిని ఈ పంప్ హౌస్ లో శుద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావ డానికి ఈ పంపు హౌస్ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం ప్రపంచంలో ఎల్ నినో ప్రకృతి ప్రభావం వలన ఈ సంవత్సరం సరైన వర్షాలు లేక వచ్చే సంవత్సరం వరకు మంచినీటి కరువు ఉంటుందని, ఎండలు ఎక్కువగా ఉండటం వలన కరెంటు కష్టాలు కూడా మొదలవుతాయి కాబట్టి అందరూ కూడా నీటిని, విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని ఎల్ నినో ప్రభావం కు గురి కాకుండా ఉండాలని సూచించారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఎంతో ప్రతిష్టాత్మకమైన శ్రావణపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన ఏరియాను ఆ గ్రామాలను పరిశీలించారు. ఈ పర్యటనలో మందమర్రి ఏరియా ఎస్.ఓ.టు జి.ఎం జి.ఎల్. ప్రసాద్, ఏ.ఐ.టి.యు.సి బ్రాంచ్ కార్యదర్శులు సలేంద్ర సత్యనారాయణ, దాగ మల్లేష్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి, కే.కే ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంబాబు, కే.కే గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, శాంతిఖని ఏజెంట్ సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్ సిహెచ్. అశోక్, ఫారెస్ట్ అధికారి నవీన్, డిజిఎం సివిల్ మదీనా భాష, డిజిఎం సర్వే భూక్య దేశాయ్, ఏరియా సెక్యూరిటీ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, వర్క్ షాప్ ఇన్చార్జి డి.జి.ఎం నరేష్‌లతో పాటు ఇతర ఉన్నతాధికారులు, ఇంజనీర్లు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: తెలంగాణలో ధైర్యసాహసాలకు, ప్రజా పోరాటాలకు ప్రతీకగా నిలిచిన పండుగ సాయన్న జయంతి వేడుకలను గురువారం కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య, సహాయ బీసీ అభివృద్ధి అధికారి మామిండ్ల చక్రధర్ పాల్గొని పండుగ సాయన్న జీవితం, ధైర్యసాహసాలు, ప్రజల కోసం ఆయన చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. పండుగ సాయన్న చరిత్రను భావితరాలకు తెలియజేస్తూ, సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక చైతన్యం పెంపొందించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు.
ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ పున్న రాజేశ్వర్ ముదిరాజ్, మాజీ జడ్పీటీసీ నంద రమేష్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు గజ్జల భిక్షపతి ముదిరాజ్, పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కల్ల గంగారాజం ముదిరాజ్, కౌన్సిలర్లు కల్ల గణేష్ ముదిరాజ్, భాను ప్రసాద్ ముదిరాజ్, బీసీ విద్యార్థి జిల్లా అధ్యక్షులు నీలా నాగరాజు ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు బట్టు విట్టల్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు, బహుజన సంఘ నాయకులు కొత్తపల్లి మల్లయ్య, ఒడ్డెర ఎల్లయ్య, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి నాగరాజుతో పాటు నరేష్, పవన్, సునీత, స్వామి, శాంతీష్ తదితరులు పాల్గొన్నారు. పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమం నివాళులర్పణతో విజయవంతంగా ముగిసింది.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్..



శంషాబాద్ నీలగిరి వార్త. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శంషాబాద్‌లోని మల్లికా కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన కీలక సన్నాహక సమావేశంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ తో కలిసి మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన సన్నద్ధత, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి అభ్యర్థిత్వం, పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం, ఎన్నికల నిర్వహణకు చేపట్టాల్సిన కార్యాచరణ తదితర అంశాలపై చర్చించారు. ఎన్నికల ప్రక్రియలో పార్టీ శ్రేణుల భాగస్వామ్యం, సంస్థాగత సమన్వయం ప్రాధాన్యతను నాయకులు వివరించారు.
ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , ఏఐసీసీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ , మాజీ ఎంపీ మల్లు రవి , రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి పారీ జాత నరసింహారెడ్డి , శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ , కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి , కూన శ్రీశైలం గౌడ్ , చల్లా నరసింహారెడ్డి , మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ , యాదవ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ , తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
అలాగే పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్ నాయకులు, ఇతర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పార్టీ నాయకత్వం చేపట్టాల్సిన సన్నాహాలు, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం, ఎన్నికల నిర్వహణలో సమష్టి కృషి వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చారు.

## ఘనంగా ఆర్ బి ఆర్ టవర్స్ లో బతుకమ్మ, దసరా ముగింపు ఉత్సవాలు..

బహుమతులు అందజేసిన అధ్యక్షుడు ఓం ప్రకాష్ గౌడ్..





మియాపూర్ నీలగిరి వార్త..
ఆర్.బి.ఆర్ టవర్స్ లో మియాపూర్‌లో బతుకమ్మ మరియు దసరా నవరాత్రి 2026 ఉత్సవాలను అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. ఆర్ బి ఆర్ టవర్స్ అధ్యక్షులు ఆర్. ఓంప్రకాష్ గౌడ్ మార్గదర్శకత్వం , సహకారంతో 11 రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవంలో కమిటీ సభ్యులు, ఆర్.బి.ఆర్ కుటుంబ సభ్యులు, వాలంటీర్లు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా రాచమల్ల కృష్ణ పటేల్, రాచమల్ల నాగేష్ పటేల్, ప్రశాంత్ గౌడ్, భాస్కర్ గౌడ్, సతీష్ గౌడ్ లు ఈ కార్యక్రమంకి హాజరు కావడం జరిగింది. వెంకట్ బ్లాక్‌కు చెందిన ఎన్. ఆశిష్ గౌడ్ సౌజన్యంతో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు మరియు దండియా ఆటలలో పాల్గొన్నవారికి అధ్యక్షుల చేతులమీదుగా బహుమతులుఅందచేశారు. శృతి బ్లాక్‌కు చెందిన టి. సాయి విష్ణు మరియు వారి కుటుంబ సభ్యులు రూ.80,000/- లకు 100 గ్రాముల వెండి నాణెం వేలంలో గెలుచుకున్నారు. ఎస్ ఎం ఆర్ నుండి 30 గ్రామ్ ల సిల్వర్ కాయిన్ లక్కీ డిప్ విజేత మాస్టర్ హర్ష కైవసం చేసుకున్నారు. కన్నుల పండుగ లా నిర్వహించిన బతుకమ్మ, దసరా ఉత్సవాలలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ, సమర్థవంతంగా ఈ బతుకమ్మ, దసరా పండుగ ల ఉత్సవాలను నిర్వహించినకమిటీ సభ్యులు అమర్, శ్రీకాంత్, అంజి రెడ్డి, సురేష్ కుమార్, కృష్ణ మోహన్, గోవింద్ నాయక్, రమణ, ఆర్ కె రెడ్డి, గండి సురేష్, లక్ష్మణ్, సత్యనారాయణ, వేమారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఆశిష్ గౌడ్ స్వాతికి నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రేమ్ నగర్ బి బ్లాక్ హనుమాన్ ఆలయంవద్ద రామకృష్ణ ఆధ్వర్యంలో భవానీ నవరాత్రుల ముగింపు వేడుకలు..



శేరిలింగంపల్లి నీలగిరి వార్త..
భవాని రామకృష్ణ ఆధ్వర్యంలో కొండాపూర్ డివిజన్ పరిధిలోనీ ప్రేమ్ నగర్ బి బ్లాక్ హనుమాన్ ఆలయం వద్ద భవానిదేవి నవరాత్రులను ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల ఉత్సవాల లో అమ్మ వారి సమక్షంలో లక్కీ డ్రా తీశారు. విజేతలకు జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. బైక్ లక్కీడ్రా లో గెలుపొందిన విజేత మణికంఠ , మహేష్ , శ్రీరామ్ లకి అందజేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,పిసిసి జెనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ మియాపూర్ సిఐ జయరామ్,ఎస్ఐ రాజేందర్ రెడ్డి, నిర్వాహకులు రామకృష్ణ, ఆర్ ఎం పి, పి ఎం పి సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ రమేష్ గౌడ్ , రూపారెడ్డి, వెంకటేష్ , సత్తిబాబు, అబిద్, రాజు తదితరులతో పాటుగా 50 మంది భవాని మాలధారులు ,200 మంది కాలనీ వాసులు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## రాయదుర్గంలో పండగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు..



శేరిలింగంపల్లి నీలగిరి వార్త : తెలంగాణ రాబిన్‌హుడ్‌గా ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిన పండగల సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలను హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి పరిధి రాయదుర్గంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ముదిరాజ్ జెండా ఆవిష్కరణ మరియు రాయదుర్గం గ్రామంలో పండుగ సాయన్న నినాదాలతో పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ పండగల సాయన్న ధైర్యసాహసాలు, పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం చేసిన సేవలను గుర్తుచేశారు. అన్యాయాన్ని ఎదిరిస్తూ సామాన్యులకు అండగా నిలిచిన ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన సాగించిన పోరాటాలు తెలంగాణ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందాయని పేర్కొన్నారు.
సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమన్నారు. ఈ గుర్తింపు ముదిరాజ్ సమాజంతోపాటు బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని మరింత పెంచుతుందని అభిప్రాయపడ్డారు. ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేయాలని, బీసీ వర్గాల ఐక్యత, సామాజిక చైతన్యం, సమానత్వ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెద్దకడబూరులో పొలిటికల్ హీట్.. నామినేషన్లలో టీడీపీ, వైసీపీ జోరు!

### ఎన్నికల వేడి.. రెండో రోజే 44 నామినేషన్లు!






పెద్దకడబూరు అక్టోబర్ 22: పెద్దకడబూరు మండలంలో ఎంపీటీసీ ఎన్నికల సందడి ఊపందుకుంది. నామినేషన్ల ప్రక్రియ రెండో రోజే రాజకీయ పార్టీల మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది. గురువారం ఒక్కరోజే మొత్తం 44 నామినేషన్లు దాఖలు కావడంతో మండలంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఇందులో టీడీపీ నుంచి 13, వైసీపీ నుంచి 30, సీపీఎం నుంచి ఒక నామినేషన్ నమోదైంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ బలాన్ని చాటుకునే ప్రయత్నంలో నామినేషన్లు సమర్పించారు.

టీడీపీ అభ్యర్థుల నామినేషన్లు
టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, సీనియర్ నాయకుడు గవిగట్టు ఈరన్న ఆధ్వర్యంలో ఆ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పెద్దకడబూరు-1 నుంచి కోడిగుడ్ల దుబ్బన్న, పెద్దకడబూరు-2 నుంచి మొట్రు రామాంజనేయులు, జాలవాడి నుంచి కె. శివలింగమ్మ, కంబళదిన్నె నుంచి బోయ నాగేంద్ర, కంబదహాల్ నుంచి నరసప్ప, హెచ్. మురవణి-1 నుంచి బోయ భీమేష్, హెచ్. మురవణి-2 నుంచి బోయ నరసయ్య, హనుమాపురం నుంచి బోయ లలిత, మేకడోణ నుంచి వహిదా నామినేషన్లు సమర్పించారు.

వైసీపీ నుంచి భారీగా నామినేషన్లు
వైసీపీ మండల కన్వీనర్ రామమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పెద్దకడబూరు-1 నుంచి నరవ విరుపాక్షిరెడ్డి, పెద్దకడబూరు-2 నుంచి బోయ శాంతమూర్తి, ఉసేన్ సాబ్, జాలవాడి నుంచి గొల్ల దేవమ్మ, కంబళదిన్నె నుంచి గొరవ మల్లయ్య, కంబదహాల్ నుంచి కె. బాబు, హెచ్. మురవణి-1 నుంచి బోయ గోవిందు, హెచ్. మురవణి-2 నుంచి ఈరేషమ్మ, హనుమాపురం నుంచి పూజారి లక్ష్మి నామినేషన్లు వేశారు.
అలాగే తారాపురం నుంచి బి. ఈశ్వరమ్మ, బురుజు మునెమ్మ, మేకడోణ నుంచి బోయ మాదేవి, బసలదొడ్డి నుంచి మహదేమ్మ, కల్లుకుంట నుంచి బోయ చిలకలడోణ నాగమ్మ, చిన్నతుంబళం-1 నుంచి ఇస్సాక్, చిన్నతుంబళం-2 నుంచి మాల లక్ష్మి, దొడ్డిమేకల నుంచి బోయ నరసమ్మ, గవిగట్టు నుంచి లక్ష్మీరెడ్డి నామినేషన్ పత్రాలు సమర్పించారు.

సీపీఎం నుంచి రాధమ్మ బరిలోకి

కల్లుకుంట ఎంపీటీసీ స్థానానికి సీపీఎం అభ్యర్థిగా ఈడిగ రాధమ్మ నామినేషన్ దాఖలు చేశారు. సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న ఆధ్వర్యంలో ఆమె నామినేషన్ సమర్పించారు.

మూడంచెల భద్రత.. ప్రశాంతంగా నామినేషన్లు

నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ మారుతి ఆధ్వర్యంలో పోలీసులు మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి మాధవీలతకు అభ్యర్థులు నామినేషన్ పత్రాలు అందజేశారు. అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి ప్రభావతి దేవి ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిగుడ్ల ఏసేపు, సొసైటీ చైర్మన్లు మీ సేవ ఆంజనేయులు, కందనాతి నరసప్ప, టీడీపీ మండల అధ్యక్షుడు గవిగట్టు మల్లికార్జున, ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్, మండల కార్యదర్శి పూజారి ఈరన్న, ఇతర టీడీపీ నాయకులు, వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు రవిచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ రఘురామ్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రెండో రోజే 44 నామినేషన్లు దాఖలు కావడంతో పెద్దకడబూరు మండలంలో ఎన్నికల పోరు మరింత ఆసక్తికరంగా మారింది. నామినేషన్ల ప్రక్రియ ముగిసే నాటికి పోటీ చేసే అభ్యర్థుల సంఖ్యపై మరింత స్పష్టత రానుంది.

## పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి దసరా శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
నిజామాబాద్‌లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కామారెడ్డి నియోజకవర్గం నేతలు మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు నింపాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజలకు సేవ చేస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావ్ ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, నిజామాబాద్ డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రెటరీ రాంభూపాల్, టిపిసిసి జనరల్ సెక్రెటరీ రాజేశ్వర్(నిర్మల్), కరీంనగర్ డిసిసి అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, ఉన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గడ్డమీది మహేష్, డిసిసి ఉపాధ్యక్షులు సబ్బాని హరికృష్ణ, సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షులు మెహర్ బాబా గౌడ్, మాజీ కౌన్సిలర్ పంపరి శ్రీనివాస్, జమీల్, సలీం, పిడుగు సాయిబాబా, చింతల రవీందర్ గౌడ్, సేవాదళ్ యూత్ అధ్యక్షులు నర్సిల్ల మహేష్ ఉన్నారు.

# గుబ్బడి పత్తేపూర్ లో ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం చేసిన

### చేవెళ్ల శాసనసభ్యులు. కాలే యాదయ్య

### గ్రామంలోని నిరుపేద లకు సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### గ్రామ సర్పంచ్ మేకల సామేల్ (సాయిలు)







నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం, నవాబుపేట్ మండల పరిధిలోని గుబ్బడి పత్తేపూర్ గ్రామంలో మేకల అనూష భర్త సుధాకర్.నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లుకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని గృహప్రవేశం చేసి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు నూతన గృహంలోకి అడుగుపెట్టిన లబ్ధిదారు కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు వారి సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన నిరు కుటుంబాలకు సొంత ఇంటి కల సహకారం కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు సొంత ఇల్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పథకంతో ఉపయోగకరంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.
ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం గ్రామ సర్పంచ్ మేకల సామేలు (సాయిలు)ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేకల సామేలు మాట్లాడుతూ.గుబ్బడి పత్యాపూర్ గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు పేద ప్రజలకు సొంతింటి కలను సహకారం చేయాలని సంకల్పంతో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో. గ్రామపంచాయతీ కార్యదర్శి పాండురంగం .ముబారక్ పూర్.గ్రామ సర్పంచ్. జామ జయయ్య. ఉప సర్పంచ్ అక్బర్. యూసుఫ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. ముబారక్ పూర్ గ్రామానికి చెందిన వడ్ల రాములు. వార్డు మెంబర్లు. మల్లేష్, జగదీష్, శ్రీలత, గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి టిఆర్ఎస్ రాజధాని రణబేరి నీ జయప్రదం చేయాలి

**- వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త: టిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల కవిత అధ్యక్షతన రాబోయే గ్రేటర్ ఎలక్షన్స్ కు సంబందించి రాజధాని రణభేరి కార్యక్రమం మియాపూర్ లోని నరేన్ గార్డెన్స్ లో జరుగుతుందనీ ఉమ్మడి గ్రేటర్ హైదరాబాద్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జీ వాసిలీ చంద్రశేఖర్ ప్రసాద్ తెలిపాడు. ఈ సందర్భంగా గురువారం రోజు పార్టీ నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో గ్రేటర్ హైదరాబాద్ ఇంచార్జ్ లు, జిల్లా అధ్యక్షులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొంటారు. మియాపూర్ ఆల్విన్ సర్కిల్ నుండి నరేన్ గార్డెన్స్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందనీ పేర్కొన్నారు. తెలంగాణ రక్షణ సేన నాయకులు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ సన్నాహాక సభకు హాజరైన

**నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామా వెంకటరెడ్డి**

**నవాబుపేట మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు. కొండల్ యాదవ్**

**వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి వెంకటయ్య**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సన్నాహక సభకు నవాబుపేట్ మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో సర్పంచులు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వీరితోపాటు నవాబుపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామా వెంకటరెడ్డి ఆధ్వర్యం లో శంషాబాద్ లోని మల్లికార్జున కన్వెన్షన్ లో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సన్నాహక సభ సమావేశానికి నవాబుపేట మండలం నుండి భారీగా బయలుదేరిన మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం అధ్యక్షులు ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ మాట్లాడుతూ వచ్చే ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గణ విజయం సాధించడం ఖాయమని ఆయన తెలిపారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు మళ్లీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టం కట్టడం ఖాయమన్నారు ఈ కార్యక్రమంలో. వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి వెంకటయ్య నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి నవాబుపేట్ మండల సర్పంచులు యావపూర్ సర్పంచ్ శివ నీల లక్ష్మణ్. నవాబుపేట్ మండల సర్పంచ్ గాజుల గూడెం నరసింహారెడ్డి. తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్. అంతగిరిపల్లి ప్రభాకర్. చించల్పేట్ సర్పంచ్ అనంత రాములు. నారే గూడెం సర్పంచ్. దీపిక దశరథ్, వీరితోపాటు ఉప సర్పంచ్లు తంగేడి పల్లి మల్లేష్, ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు సన్నహాక సభకు భారీ సంఖ్యలో నవాబుపేట్ మండలం నుండి హాజరయ్యారు.

## ముఖ్యమంత్రి కొడంగల్ పర్యటన బందోబస్తును విజయవంతంగా పూర్తి చేసిన పోలీస్ అధికారులు,

**సిబ్బందికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ అభినందనలు**





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి , తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా కొడంగల్ పర్యటన సందర్భంగా నిర్వహించిన పోలీస్ బందోబస్తు విధులను విజయవంతంగా పూర్తి చేసిన వికారాబాద్ జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు ఇతర జిల్లాల నుంచి బందోబస్తు విధుల నిమిత్తం వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్, ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యమంత్రి,పర్యటనను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం, విధులను సమన్వయంతో నిర్వహించడం, కేటాయించిన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వర్తించడం ద్వారా బందోబస్తును విజయవంతంగా పూర్తి చేయడంలో ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషించారని ఎస్పీ, ప్రశంసించారు. జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు ఇతర జిల్లాల నుంచి వచ్చిన పోలీస్ బృందాలు సమన్వయంతో, అప్రమత్తంగా విధులు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, పర్యటన ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా ముగియడంలో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది కృషి ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. ఈ సందర్భంగా బందోబస్తు విధుల్లో పాల్గొన్న అన్ని విభాగాల పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఇదే క్రమశిక్షణ, అంకితభావం, సమన్వయంతో భవిష్యత్తులోనూ విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి

**నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, ప్రతి నీటి బొట్టును సంరక్షించాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**









కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గుతున్న నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో పంటల సాగు చేపట్టాలని, నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. గురువారం సదాశివనగర్ మండలం ధర్మారావుపేట గ్రామం లోని రైతు వేదికలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలు, పత్తి మార్కెటింగ్, కనీస మద్దతు ధరలపై రైతులకు అవగాహన కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, మార్కెటింగ్ విధానాలు, మద్దతు ధరలకు సంబంధించిన సమాచారాన్ని రైతులకు చేరవేయా లని అధికారులను ఆదేశించారు.

అనంతరం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమం, ఖేత్ బచావో అభియాన్‌లో భాగంగా రైతులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంతో పాటు కామారెడ్డి జిల్లాలోనూ వర్షపాతం తక్కువగా నమోదవుతోందని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో భూగర్భ జలమట్టం సుమారు నాలుగు నుంచి ఐదు మీటర్ల మేర తగ్గిందని పేర్కొన్నారు. సదాశివనగర్, పెద్దకొడప్గల్, మహమ్మద్‌నగర్ తదితర మండలాల్లో వర్షపాతం లోటు కారణంగా పొడి వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. రాబోయే ఎనిమిది నుంచి తొమ్మిది నెలలు నీటి నిర్వహణ పరంగా అత్యంత కీలకమని, నిజాంసాగర్ ఆయకట్టుతో పాటు చిన్న చెరువులు, ఇతర నీటి వనరుల్లో నీటి లభ్యతను అంచనా వేసి రైతులు పంటల సాగుపై నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం

రాబోయే యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను బట్టి వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, జొన్న, మొక్కజొన్న, శనగ, కంది, వేరుశనగ వంటి ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. నీటి లభ్యతను అంచనా వేయకుండా అధిక నీటి అవసరమయ్యే పంటలను సాగు చేస్తే రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భూమి స్వభావం, నేల పరిస్థితులు, నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు.

నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రతి ఇంటి వద్ద, ప్రతి గ్రామంలో వర్షపు నీటిని ఒడిసిపట్టే చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఇంకుడు గుంతలు, వ్యవసాయ క్షేత్రాల్లో నీటి నిల్వ గుంతలు, భూగర్భ జలాల పునరుద్ధరణ నిర్మాణాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వర్షపు నీరు వృథా కాకుండా సంరక్షించడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. రైతులు నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, రాబోయే కాలానికి తగిన విధంగా నీటి నిర్వహణ చేపట్టాలని కోరారు.

నేల ఆరోగ్య పరిరక్షణతో సాగు ఖర్చులు తగ్గించాలి

ఖేత్ బచావో అభియాన్‌లో భాగంగా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, భూసారాన్ని పునరుద్ధరించడం, రసాయన ఎరువులు, పురుగు మందుల అధిక వినియోగాన్ని తగ్గించడంపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించడం, పంట మార్పిడి విధానాన్ని పాటించడం, పంట వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం వంటి శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను క్రమంగా అవలంబించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించి, నేల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని పేర్కొన్నారు.

ఉద్యాన పంటలతో అదనపు ఆదాయం

రైతులు తమ భూమి స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా ఆయిల్‌పామ్, కూరగాయలు తదితర ఉద్యాన పంటల సాగును పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు, ఆదాయాన్ని పెంచుకునేందుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, పంటల ఎంపికలో అప్రమత్తంగా ఉండాలని, ప్రతి నీటి బొట్టును సమర్థంగా వినియోగించుకుంటూ నీటి సంరక్షణ చర్యల్లో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, సర్పంచ్ వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, ఉద్యాన వన శాఖ అధికారి జ్యోతి, తహసీల్దార్ మార్కెటింగ్ అధికారి రమ్య, సత్యనారాయణ, ఎంపీడీవో, ఎంపీపీ, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన చిర్రా రవీందర్ యాదవ్

**కేసీఆర్ సంక్షేమ పాలనను ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారు ..**

**చిర్రా రవీందర్ యాదవ్..**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ను ఉద్యమకారుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించినట్లుగా పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో నెలకొన్న అభిప్రాయాలు వంటి అంశాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చినట్లు తెలిసింది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని కేటీఆర్ సూచించినట్లుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాన్ని నిరంతరం కొనసాగించాలని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలని స్పష్టం చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయమని శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో పార్టీ బంపర్ మెజారిటీ సాధిస్తుందని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చర్చించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ, ప్రభుత్వ విధానాలపై ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. కేసీఆర్ సంక్షేమ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్తూ, కేటీఆర్ నాయకత్వంలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుని రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేస్తామని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

# కోటలో ఘనంగా దుర్గామాత నవరాత్రుల ముగింపు వేడుకలు.

**అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి**

**మాజీ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. కిలా వరంగల్ తూర్పు కోట పోచమ్మ దేవాలయం , ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలలో ఏర్పాటుచేసిన దుర్గామాతల నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించి బుధవారం రాత్రి రంగ రంగ వైభవంగా ముగింపు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ దంపతులను ఉత్సవ కమిటీ వారు సన్మానించి సహకరించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వారు కోయ గిరిజనులతో దింసా డాన్సులు, డప్పు చప్పుళ్ళు, సౌండ్ సిస్టం మొదలగు వాటితో మహిళలు పెద్ద మొత్తంలో పాల్గొని ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగింపు వేడుకలను ఉద్దేశించి మాజీ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో అమ్మవారి నవరాత్రి వేడుకలు నిర్వహించారని ఆ అమ్మవారి ఆశీస్సులతో కిలా వరంగల్ తూర్పు కోట ప్రజలందరూ సంతోషంగా ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆ అమ్మవారిని వేడుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రెండు ఉత్సవ కమిటీలకు సంబంధించిన యూత్ సభ్యులు మహిళలు మరియు మాల ధారణ పొందిన భవాని లు తదితరులు పాల్గొని నిమజ్జనం చేయడం జరిగింది.

# వెల్మకన్నె గ్రామం

వెల్మకన్నె గ్రామంలో ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు



నీలగిరి వార్త , గట్టుప్పల్ మండలం, వెల్మకన్నె గ్రామంలో ప్రజా వీరుడు, తెలంగాణ రాబిన్ హుడ్‌గా పేరుగాంచిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ధైర్యసాహసాలను, ప్రజల కోసం చేసిన పోరాటాలను స్మరించుకున్నారు.

## వరంగల్ ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

పోలీస్ స్టేషన్ నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా విధులు నిర్వర్తించాలి.

వరంగల్ సీపీ ఎన్. శ్వేత, ఐపీఎస్



వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ బుధవారం ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ శుఖూర్‌కు పలు కీలక సూచనలు చేస్తూ, పోలీస్ స్టేషన్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని, విధుల పట్ల పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంలో నిర్లక్ష్యానికి తావులేకుండా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో వరంగల్ ఇన్‌చార్జి ఏసీపీ నర్సింహారావు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న అధ్యాపకులకు. కేయూ వి సి అభినందనలు.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. చెన్నైలోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సెప్టెంబర్24, 25 , న నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో పరిశోధన పత్రం సమర్పించిన కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, జర్నలిజం విభాగం అధ్యాపకుడు, పి ఆర్ ఓ డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డిలను కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి గురువారం తన చాంబర్‌లో అభినందించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ అధ్యాపకులు బోధనతో పాటు పరిశోధన రంగంలోనూ చురుకుగా పాల్గొంటూ అంతర్జాతీయ స్థాయిలో తమ పరిశోధనలను ప్రదర్శించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉన్నత విద్యా ప్రమాణాల పెంపునకు పరిశోధనలు దోహదపడతాయని, నూతన ఆవిష్కరణలు, విజ్ఞాన విస్తరణకు అధ్యాపకుల పరిశోధనా కృషి ఎంతో అవసరమని అన్నారు. భవిష్యత్తులోనూ అధ్యాపకులు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొంటూ విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ జితేందర్, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన హక్కుల సాధనకు కొమరం భీమ్ పోరాటం స్ఫూర్తిదాయకం.

ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి!



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో గురువారం గిరిజన హక్కుల ఉద్యమ నేత కొమరం భీమ్ జయంతి వేడుకలను కళాశాల ఎస్సీ ఎస్టీ సెల్ సంచాలకులు డాక్టర్ పుల్లా రమేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ కోసం కొమరం భీమ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా నిలబడి, గిరిజన ప్రజల హక్కుల సాధన కోసం ఆయన సాగించిన ఉద్యమం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అడవి, భూమి, నీటిపై గిరిజనులకు హక్కులు ఉండాలనే ఆయన ఆకాంక్ష గిరిజన సంక్షేమం, సామాజిక న్యాయం పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తుందని అన్నారు. కొమరం భీమ్ ఆశయాలను విద్యార్థులు తెలుసుకోవడంతో పాటు సమానత్వం, సామాజిక న్యాయం, మానవీయ విలువలను జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ద్వారా వారి ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.ఎన్. రెహమాన్, ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ డాక్టర్ బిక్షపతి ,అధ్యాపకులు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముబారక్ పూర్ గ్రామంలో ఘనంగా దుర్గామాత నిమర్జన వేడుకలు

తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో అమ్మవారి పూజలు పదవరోజు వైభవంగా ఊరేగింపు. గ్రామ సర్పంచ్ జామ జయయ్య మాల ధారణ చేసిన భక్తులను సన్మానించిన ఉపసర్పంచ్. వడ్ల రాములు పార్వతమ్మ







నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

నవాబుపేట్ మండల పరిధిలోని ముబారక్ పూర్ గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిగాయి తొమ్మిది రోజులపాటు గ్రామంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహిస్తూ భక్తులు భక్తి పరవశంలో మునిగిపోయారు పదో రోజు దుర్గా మాతను గ్రామంలో ఊరేగింపుగా తీసుకువెళ్లడంతో గ్రామం అంతా ఆధ్యాత్మిక శోభతో సంతరించుకుంది. నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామ ప్రజలు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తమ కుటుంబాలు సంతోషంగా సుఖంగా ఉండాలని గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన పూజ కార్యక్రమాలతో గ్రామంలో భక్తిమయ వాతావరణం నెలకొంది

పదో రోజు అమ్మవారిని ఊరేగింపుగా తీసుకు వెళ్లే కార్యక్రమం భక్తుల సందడి మధ్య కొనసాగింది భక్తి పాటలు జై దుర్గా మాత నినాదాలతో గ్రామ వీధులన్నీ మారుమోగాయి గ్రామ ప్రజలు మహిళలు యువకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని ఘనంగా 6వీడ్కోలు పలికారు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన ఈ ఊరేగింపు గ్రామంలో ప్రజల్లో భక్తి భావాన్ని ఐక్యతను చాటిచెప్పింది.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జామ జయయ్య మాట్లాడుతూ ముబారక్ పూర్ గ్రామంలో తొమ్మిది రోజులపాటు దుర్గ మాత నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు. పొందడం ఆనందంగా ఉందన్నారు దుర్గ మాత కృపతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని గ్రామంలో శాంతి సౌభాగ్యాలు వెల్లివిర్యాలని ఆకాంక్షించారు ఉత్సవాలలో పాల్గొని. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులతో మాలాధారణ చేసిన భక్తులను గ్రామ ఉపసర్పంచ్ వడ్ల పార్వతమ్మ రాములు సన్మానించారు భక్తితో మాలదరణ చేసి ఆ నియమ నిష్ఠలతో పూజలు నిర్వహించిన భక్తులను అభినందించారు భక్తి విశ్వాసం క్రమశిక్షణతో ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం మన సంప్రదాయాలకు ప్రతి కాని పేర్కొన్నారు. దుర్గ మాత ఆశీస్సులు ప్రతి ఒక్కరు పైన ఉండాలని గ్రామ ప్రజలందరూ సుఖసంతో షాలతో జీవించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో దుర్గ మాత నవరాత్రి ఉత్సవాలలో పదో రోజు ఊరేగింపు ఈ కార్యక్రమం భక్తులు కోలాహాలాల మధ్య ఘనంగా మూశాయని గ్రామ ప్రజలు ఐక్యతకు భక్తి సాంప్రదాయాలకు ఈ ఉత్సవాలు ప్రత్యేకంగా నిలిచాయి అమ్మవారి ఆశీస్సులతో ముబారక్పూర్ గ్రామంలో ప్రజలందరూ గ్రామంలో సుభిక్షంగా ఉండాలని భక్తులు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో. నవాబు పెట్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు అంతమొల్ల దయాకర్ రెడ్డి., వార్డు మెంబర్లు. ఒకటవ వార్డు మెంబర్, ఏ భీమ్ రెడ్డి, రెండవ వార్డ్ మెంబర్. ఏ శ్రీకాంత్, వడ్ల పార్వతమ్మ, నాలుగవ వార్డు మెంబర్, స్వర్ణలత,పి, ఐదవ వార్డ్ మెంబర్. జై ప్రకాష్, ఆరవ వార్డు మెంబర్,.ఎన్ శ్యామలమ్మ, ఏడవ వార్డు మెంబర్. ఎం రమేష్, ఎనిమిది వార్డు మెంబర్, ఎస్. మల్లమ్మ. వీరితోపాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఊరేగింపును ఎంతో వైవిధ్యంగా ఘనంగా జరుపుకున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

అర్హులైన పేదలకు న్యాయం చేయాలి - కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్, వామపక్ష పార్టీల మహాధర్నా.. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నేతల ఆగ్రహం









ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్ 22: ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన పేదలకు న్యాయం చేయాలని, లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీల ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించారు. ఈ మహాధర్నాకు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అధ్యక్షత వహించాగా ఈ సందర్భంగా బీఆర్ఎస్, వామపక్ష పార్టీల నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరి స్తున్న విధానాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీలో చేరితే లేదా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుంటేనే సంక్షేమ పథకాలు అందుతాయన్న ధోరణితో అధికార పార్టీ వ్యవహరిస్తోందని నాయకులు విమర్శించారు. సంక్షేమ పథకాలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం సరికాదని, అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ పథకాల అమలులో అన్ని వర్గాల అర్హులకు ప్రాధాన్యత కల్పించిందని నాయకులు గుర్తుచేశారు. గతంలో అనుసరించిన పారదర్శక విధానాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అమలు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను తప్పనిసరిగా గ్రామసభల ద్వారానే చేపట్టాలని స్పష్టం చేశారు.

మహాధర్నాలో ప్రధాన డిమాండ్లు..

ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత లబ్ధిదారులను గ్రామసభల ద్వారానే ఎంపిక చేయాలి.

తక్షణమే ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలి.

గతంలో ఇందిరా ఆవాస్ యోజన, ఆర్‌సీహెచ్ పథకాల కింద మంజూరై, బిల్లులు అందక అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్లకు వెంటనే బిల్లులు మంజూరు చేయాలి.

మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పెండింగ్ ఫైనల్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి.

అర్హులైన పేదల వివరాలతో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం

మహాధర్నాలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులకు వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం వివిధ గ్రామాలు, మండలాల వారీగా అర్హులైనప్పటికీ ఇళ్లు మంజూరు కాని పేద లబ్ధిదారుల ఫొటోలు, వివరాలను సేకరించి ప్రదర్శించారు. జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారి అధ్యక్షతన బీఆర్ఎస్, వామపక్ష పార్టీల నాయకులు సంయుక్తంగా ర్యాలీగా జిల్లా కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

గ్రామాల వారీగా అర్హులైన పేద లబ్ధిదారుల వివరాలను, వారి ఫొటోలతో సహా వినతిపత్రానికి జతచేసి అందజేశారు. అర్హత ఉన్నప్పటికీ ఇళ్లు మంజూరు కాని ప్రతి పేద కుటుంబానికి న్యాయం చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. గ్రామపంచాయతీల్లో తప్పనిసరిగా గ్రామసభలు నిర్వహించి, ప్రజల సమక్షంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా నిజమైన నిరుపేదలకు ఇళ్లను మంజూరు చేయాలని, గతంలో ఇళ్లు మంజూరై బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులకు తక్షణమే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మహాధర్నాలో బీఆర్ఎస్, వామపక్ష పార్టీల నాయకులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అర్హులైన ఇళ్ల లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల భద్రతకు ప్రాధాన్యత.

విధి నిర్వహణలో తప్పనిసరిగా రక్షణ పరికరాలు వినియోగించాలి.

కార్మికులకు రక్షణ పరికరాలు పంపిణీ చేసిన.

జిడబ్ల్యూఎంసీస్పెషల్ ఆఫీసర్ హన్మకొండ జిల్లా కలెక్టర్.

చాహత్ బాజ్‌పాయ్, కమిషనర్ టి. వెంకన్న.




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. పారిశుద్ధ్య కార్మికుల భద్రతే అత్యంత ప్రాధాన్యత అని జిడబ్ల్యూఎంసీ స్పెషల్ ఆఫీసర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్ పేర్కొన్నారు. గురువారం జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయంలో కలెక్టర్ ఛాహాట్ బాజ్ పాయి, కమిషనర్ టి. వెంకన్నతో కలిసి పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫార్మ్, యాప్రాన్లు, బూట్లు, గ్లౌజులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా యూనిఫార్మ్‌తో పాటు అప్రాన్ ధరించాలని, బూట్లు, గ్లౌజులు ఉపయోగించాలని సూచించారు. కార్మికుల ఆరోగ్యం, వ్యక్తిగత భద్రతను కాపాడటంలో రక్షణ పరికరాలు కీలకమని పేర్కొంటూ, వాటిని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వినియోగించాలని తెలిపారు. కమిషనర్ వెంకన్న మాట్లాడుతూవిధి నిర్వహణలో ప్రతి కార్మికుడు తప్పనిసరిగా యూనిఫార్మ్‌తో పాటు రక్షణ పరికరాలను ధరించి, తమ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, సానిటరీ సూపర్వైజర్లు గోల్కొండ శ్రీను, భాస్కర్, శ్యామ్ రాజ్, అనిల్ కుమార్, భాస్కర్ సానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న.

## దేవాలయ కమిటీ అధ్యక్షులు.

## వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. గురువారం రోజున శ్రీ కనక దుర్గా దేవాలయం లో అమ్మ వారి నవరాత్రుల్లో విశేషంగా పూజలు అందుకున్న అమ్మవారి ఉత్సవ మూర్తి కి దేవాలయ ఆలయ అధ్యక్షులు వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మీసాల ప్రకాష్ గారు దగ్గర ఉండి అమ్మవారి యొక్క శోభ యాత్ర నిర్వహించి నిమజ్జన కార్యక్రమం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ అమ్మవారి నిమజ్జన కార్యక్రమం శ్రీ కనకదుర్గ దేవాలయం నుండి ఆలయ కమిటీ అధ్యక్షులు మీసాల ప్రకాష్ ట్రాక్టర్ నడుపుతూ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ట్రాక్టర్ పై ఎక్కించి ఆలయ కమిటీ సభ్యులు భక్తులతో కలిసి కట్ట మల్లన్న చెరువులో నిమజ్జనం చేశామని తెలిపారు అమ్మవారి యొక్క కృప కటాక్షాలు అందరికీ ఉండాలి అని ఆయన కోరుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల విద్యాప్రదాత ఎస్ఆర్ శంకరన్

గురుకుల విద్యా వ్యవస్థకు పునాది వేసిన దార్శనికుడు..

ఉచిత విద్య, వసతి, సమాన అవకాశాల కల్పనలో ఎస్.ఆర్ శంకరన్ సేవలు చిరస్మరణీయం

స్వేరోస్ జిల్లా అధ్యక్షులు కోండ్రు రామచంద్రు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 22 : పేద విద్యార్థుల విద్యాప్రదాత ఎస్.ఆర్ శంకరన్ అని, ఉచిత విద్య, వసతి, సమాన అవకాశాల కల్పనలో ఆయన సేవలు చిరస్మరణీయమని స్వేరోస్ జిల్లా అధ్యక్షులు కోండ్రు రామచంద్రు అన్నారు. నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద గురువారం ఎస్.ఆర్ శంకరన్ 92వ జయంతి, స్వేరోస్ డే లను పురస్కరించుకొని స్వేరోస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్.ఆర్ శంకరన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాం సుందర్ తో కలసి స్వేరోస్ జిల్లా అధ్యక్షులు కోండ్రు రామచంద్రు స్వేరోస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ స్వేరోస్ నాయకులు మాట్లాడుతూ.. సమాజంలో పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదు.. కులం, ఆర్థిక స్థితిగతులు, సామాజిక వివక్ష పిల్లల భవిష్యత్తుకు అడ్డంకులు కావద్దు.. పేద కుటుంబాల్లో పుట్టిన పిల్లలు కూడా ఉన్నత విద్యను అభ్యసించి గౌరవప్రదమైన జీవితాన్ని సాధించాలనే ఆశయాలతో తన జీవితాన్ని సామాజిక సేవకు అంకితం చేసిన గొప్ప పరిపాలనా దార్శనికుడు డాక్టర్ ఎస్.ఆర్ శంకరన్ అని కొనియాడారు. ప్రభుత్వ పదవిని అధికార ప్రదర్శనకు కాకుండా అణగారిన వర్గాల అభ్యున్నతికి ఉపయోగించిన ఆయనను ప్రజలు ప్రేమతో 'పేదల ఐఏఎస్ అధికారి'గా గుర్తుచేసుకుంటున్నారన్నారు. డాక్టర్ ఎస్.ఆర్ శంకరన్ 1934 అక్టోబర్ 22న జన్మించారని అన్నారు. ఆయన 92వ జయంతి సందర్భంగా విద్య, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కోసం చేసిన ఎస్.ఆర్ శంకరన్ సేవలను స్మరించుకోవడం సమాజానికి ఎంతో అవసరం అన్నారు. పేద కుటుంబాలకు చెందిన పిల్లలు ప్రైవేటు పాఠశాలల్లో చదివే స్థోమత లేక నాణ్యమైన విద్యకు దూరమవుతున్న పరిస్థితులను



మార్చేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1984లో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల అభివృద్ధికి శంకరన్ కృషి చేశారన్నారు. పేదల కన్నీళ్లు తుడవడమే నిజమైన ప్రజాసేవగా భావించిన ఎస్.ఆర్. శంకరన్ జీవితం.. విద్యను హక్కుగా చూడాలని, సంక్షేమాన్ని సామాజిక బాధ్యతగా అమలు చేయాలని నేటి సమాజానికి చాటి చెబుతోంది. ఈ కార్యక్రమంలో సీనియర్ స్వేరోస్ నాయకులు పోలేపొంగు ఆంజనేయులు, మోదుగు నాగేశ్వరావు, కలకోట సంపత్, పిడమర్తి వెంకటేశ్వర్లు, శీలం ప్రసాద్, మందుల వెంకన్న, బండ్ల నాగేశ్వరరావు, డాక్టర్ పిసి వీరస్వామి, వంగూరి దశరద్, మేకల భాస్కర్, మందుల రమేష్, అప్పారావు, గౌతమ్, చిట్టీబాబు, మహేష్, గద్దల నాగరాజు, గుజ్జు కృష్ణ, మోదుగు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# QVSE (Quantum Vest Stock Exchange)

# యాప్‌తో ఆన్‌లైన్ పెట్టుబడి మోసాలు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి .

వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. ప్రజలు ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో జరుగుతున్న మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ సూచించారు. ఇుఖాజు (ఉఋఖుత్బఏ ఎవర్ కౌశీఎని జుఇుఎ ష్ఠుఅస్త్రవ) యాప్ ద్వారా పెద్ద ఎత్తున ఆన్‌లైన్ పెట్టుబడి మోసాలు జరుగుతున్నట్లు కేంద్ర, రాష్ట్ర సైబర్ క్రైమ్ విభాగాలు హెచ్చరించాయని తెలిపారు. ఈ మోసంలో భాగంగా సైబర్ నేరగాళు బాధితులను ఇుఖాజు యాప్ ఇూఖ ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోవాలని ప్రేరేపిస్తున్నారు. అనంతరం భారతీయ రూపాయలను దీఅఖుఅఎవ ఎక్స్ఛేంజ్ ద్వారా క్రిప్టోకరెన్సీగా మార్చి పెట్టుబడి పెట్టాలని సూచిస్తున్నారు. కనీసం 500 ఖుణు (సుమారు రూ.54,000) పెట్టుబడి పెడితే 1 శాతం లాభం వస్తుందని ఆశ చూపుతున్నారు. అంతేకాకుండా, ఇతరులను యాప్‌లో చేర్పిస్తే మొదటి స్థాయి రిఫరల్‌కు 50 ఖుణు, రెండో స్థాయి రిఫరల్‌కు 25 ఖుణు ఇస్తామని నమ్మిస్తున్నారు. ఈ తరహా మోసాలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 56 కేసులు నమోదయ్యాయని తెలిపారు.

ప్రజలు ఈ క్రింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి:

- అధిక లాభాలు, తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం వస్తుందని చెప్పే ఆన్‌లైన్ పెట్టుబడి పథకాలను నమ్మవద్దు.
- తెలియని వ్యక్తులు పంపే ఇూఖ ఫైళ్లను, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దు.
- ధృవీకరించని యాప్‌లు, ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లలో డబ్బు పెట్టుబడి పెట్టవద్దు.
- క్రిప్టోకరెన్సీ రూపంలో డబ్బు బదిలీ చేయాలని కోరితే అప్రమత్తంగా ఉండండి.
- మీ ఇూలు, బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లను ఇతరులతో పంచుకోవద్దు.
- ఇతరులను రిఫర్ చేస్తే అదనపు ఆదాయం వస్తుందని చెప్పే పథకాల పట్ల జాగ్రత్తగా ఉండండి. అత్యాశకు పోయి కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోవద్దు. అప్రమత్తతే సైబర్ మోసాల



నుంచి రక్షణ. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలి లేదా www.cyb ercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలి. త్వరగా ఫిర్యాదు చేయడం ద్వారా నష్టాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుంది అని తెలియజేశారు.

# ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా తొలి మేనేజింగ్ కమిటీ ( వీజ) సమావేశం లో పాల్గొన్న

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

జూనియర్, యూత్ రెడ్‌క్రాస్ విభాగాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి.

మానవత్వానికి మరో రూపం రెడ్ క్రాస్ సొసైటీ..జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

రెడ్‌క్రాస్ జిల్లా మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశంలో కలెక్టర్ డా. సత్య శారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా తొలి మేనేజింగ్ కమిటీ (వీజ) సమావేశాన్ని గురువారం జిల్లా కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించనైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

సామాజిక సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని వారు పేర్కొన్నారు. మానవత్వానికి మరో రూపం ఇండియన్ రెడ్ క్రాస్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ గా సేవా దృక్పథం తో పనిచేయాలని సూచించారు.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రపంచవ్యాప్తంగా మానవతా విలువలకు, స్వచ్ఛంద సేవలకు ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు.

ప్రతి పౌరుడు రెడ్‌క్రాస్ సభ్యత్వం తీసుకొని సమాజ సేవలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

మహిళా, శిశు సంక్షేమం, వయోవృద్ధుల సంక్షేమ శాఖల సహకారంతో ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. వయోవృద్ధుల సంక్షేమానికి 'ప్రణామ్' కార్యక్రమం వయోవృద్ధుల కోసం 'ప్రణామ్' కార్యక్రమం ద్వారా ఆహ్లాదకరమైన కార్యక్రమాలు నిర్వహించి, వారిలో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతోపాటు సామాజిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా రక్తదాన శిబిరాలను విస్తృతంగా నిర్వహించాలని, పాఠశాలలు, కళాశాలల్లో జూనియర్ రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్ విభాగాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.

యువతలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు నషా ముక్త్ భారత్ -- మాదకద్రవ్య రహిత వరంగల్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యతకు ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకొని నీటి పొదుపు, సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అవసరంలో ఉన్న పేదలు, నిరుపేదలు, బాధితులకు రెడ్‌క్రాస్ సభ్యులందరూ సమన్వయంతో సేవలందించాలని పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వరంగల్ బేతి అశోక్ బాబు మాట్లాడుతూ

వరంగల్‌లో నూతనంగా నిర్మించిన కలెక్టరేట్ భవన సముదాయంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యాలయానికి స్థలం కేటాయించాలని, ఎంజీఎం సూపర్




స్పెషాలిటీ ఆసుపత్రితోపాటు నర్సంపేట, వర్ధన్నపేట ప్రాంతాల్లో జనరిక్ మెడికల్ స్టోర్ల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసి, అవసరమైన స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్‌ను కోరగా అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో మేనేజ్‌మెంట్ కమిటీ నిర్ణయం మేరకు ఇ.వి. శ్రీనివాసరావును ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా సలహాదారుగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. సమావేశంలో వరంగల్ జిల్లా ఎగగ్రీవంగా ఎంపిక చైర్మన్ బేతి అశోక్ బాబు, మేనేజింగ్ కమిటీ పరిచయం చేసినారు హనుమకొండ రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యులు, జిల్లా గౌరవ సలహాదారు ఇ.వి. శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ శానబోయిన రాజ్‌కుమార్, రాష్ట్ర పాలక మండలి సభ్యులు నాడెం శాంతికుమార్, కోశాధికారి బొల్లం శివ, జిల్లా పాలక మండలి సభ్యులు మండల పరశురాములు, తోట సంపత్ కుమార్, చొప్పరి సోమయ్య, కుసుమ సత్యనారాయణ, మామిడాల రమేష్ బాబు, మోతె తిరుపతిరెడ్డి, డా. గజవెల్లి రాజ్‌కుమార్, ముల్క ప్రసాద్, వడ్డె రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్, సుమన్, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వసంత, సహాయ కార్మిక శాఖ అధికారి భార్గవ్‌తోపాటు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ప్రజల ఆరోగ్యం, రక్తదానం, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, సామాజిక సంక్షేమం వంటి రంగాల్లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వ శాఖలు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

Printed by HAMARA WARANGAL PRINTERS AND GRAPHICS Published by GUNDLA SRINIVAS on behalf of GUNDLA SRINIVAS, printed at WARANGAL and published at H-NO: 2-55, PEDDAPUR VENKATAPUR MANDAL, PEDDAPUR, WARANGAL, TELANGANA - 506168. editor CHENNA RAMA KRISHNA.9573317147,8096914960